# 25th International Womens Day Celebrations at Dravidian University

**తేది:09.03.2020**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం వర్సిటీ ఉమెన్ సెల్ ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ డా.ఎస్.హేమలత ఆధ్వర్యంలో శ్రీ కందుకూరి వీరేశలింగంపంతులు సెమినారు హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి, గౌరవ అతిథిగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, ప్రత్యేక అతిథిగా కుప్పం ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.శ్యామలదేవిలు పాల్గొనగా వర్సిటీ ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య జె.వి.సత్యవాణి అధ్యక్షులుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి మాట్లాడుతూ... మన పురాణాల్లో శివపార్వతులు, రాధాకృష్ణులు ఇలా ముందు స్త్రీకి ప్రాధాన్యం ఇచ్చిన తరువాతనే పురుషులకు ప్రాధాన్యం అనేది దేవుళ్ళ నుండి కూడా మనకు సాంప్రదాయంగా వస్తోందన్నారు. కనుక బాలికలు, స్త్రీలు సంతోషంగా, సమృద్ధిగా ఉంటేనే సమాజం అనేది అన్ని విధాలుగా అభివృద్ధిబాటలో పయనిస్తుందని అన్నారు. ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల కంటే విద్యార్థినుల శాతం ఎక్కువగా ఉందన్నారు.

వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... స్త్రీలు ఏ అంశంలోనైనా పురుషులకు తక్కువ కాదని, అన్ని రంగాల్లో స్త్రీలు 21వ శతాబ్దంలో దూసుకుపోతున్నారని అన్నారు. పురుషాధిక్య సమాజంలో ఏవైనా చిన్న చిన్న అవమానాలు స్త్రీలు ఎదుర్కొన్నప్పటికీ వాటిని మనోధైర్యంతో పోరాడి విజయం సాధించాలని కోరారు. ఎటువంటి పరిస్థితుల్లో ఆత్మస్థైర్యం కోల్పోకుండా తమ జీవితాల్లో ముందడుగు వేయాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను పెంచేటప్పుడు బాల బాలికలకు గల ప్రత్యేక హక్కులు, విధులు గురించి ఇంటి దగ్గర మంచి సూచనలు ఇవ్వాలన్నారు. తద్వారా వారు పాఠశాలల్లో గానీ, కళాశాలల్లో గానీ మంచి నడవడికను కొనసాగించి దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదిగి ఈ సమాజంలో స్త్రీ పురుష అసమానతలను తొలగించేందుకు దోహదపడతారన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో విద్యార్థినులకు మంచి వసతులతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు.

కుప్పం ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.శ్యామలదేవి మాట్లాడుతూ... విద్యార్థినీ విద్యార్థులు చదువుకునే వయసులో చదువు మీదనే శ్రద్ధ పెట్టాలన్నారు. ఆకర్షణలకు లోనవకుండా తమ లక్ష్యాలపైన దృష్టి పెట్టాలన్నారు. కళాశాల విద్యార్థినులు తాము ధరించే దుస్తులపైన కూడా శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. దుస్తులనేటివి మనకు గౌరవం తీసుకొచ్చే విధంగా ధరించాలని సూచించారు. జీవితంలో సాధించాల్సిన లక్ష్యాలు నిర్ణయించుకొని వాటిని సాకారం చేసుకునే దిశగా పయనించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భాషా శాఖ డీన్ ఆచార్య ఎన్.సుశీల, ఆచార్య శారద, డా.విజయవర్ధిని, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఎస్.చిన్నరెడ్డయ్య, డా.శ్రీప్రియ, డా.కలైయరసి, డా.జి.శైలమ్మ, డా.యశోద, డా.మెర్సీజ్యోతి, డా.మెర్సీరత్నారాణి, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






NIVERSITY
426, Andhra Pradesh
Prof.T.Anuradha
Dr.Shyamala Devi, MBBS, MS
Dr.J.Hemalatha





RSITY
adesh
Guest of Honour
Prof.T.Anuradha
Guest of Eminence
DRAVIDIAN UNIVERSITY




DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426, Andhra Pradesh
Women's Cell
Prof. G.Lokanadha Reddy
Theme: Each for Equal
International Women's Day
Celebrations -2020
J.V.Jetyavani
Venue : Seminar Hall, Emeneau House
Date and Time : 9th March 2020 : 11.00 a.m
All are Invited
Prof.T.Anuradha
Dr.Shyamala Devi, MBBS, MS
Dr.S.Hemalatha




DRAVIDIAN UNIVERSITY


DRAVIDIAN UNIVERSITY